క్లుప్తంగా

నేడు కల్లూరులో 'వై ఏపీ నీడ్స్ జగన్'

గార్లదిన్నె: కల్లూరు–2 గ్రామ సచివాలయంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

పేదలకు ఉచితంగా న్యాయసేవలు


మాట్లాడుతున్న జేఎఫ్‌సీఎం దీప్తి

గుత్తి: పేదలకు ఉచితంగా న్యాయసేవలు అందిస్తామని జేఎఫ్‌సీఎం దీప్తి అన్నారు. పట్టణంలోని ఏడీజే కోర్టులో గురువారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ అవగాహన సదస్సులు నిర్వహించి ఉచిత న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్‌బాబు, ఏపీపీ బుసా సుధీర్‌రెడ్డి, ఏజీపీ తిమ్మారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

గుత్తి ఎస్‌ఐగా నబీరసూల్


ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని కలిసిన ఎస్‌ఐ నబీరసూల్

గుత్తి: గుత్తి నూతన ఎస్‌ఐగా నబీరసూల్ గురువారం సీఐ వెంకట్రామిరెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్‌ఐగా పని చేస్తున్న శ్రీనివాసులు గుంతకల్లుకు బదిలీ అయ్యారు. అనంతపురం త్రీ టౌన్‌లో ఎస్‌ఐగా పని చేస్తున్న నబీరసూల్ ఇక్కడికొచ్చారు. నబీరసూల్ గుంతకల్లుకు వెళ్లి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

గుత్తి చెరువు పరిశీలన


గుత్తి చెరువును పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి: గుత్తి చెరువును గురువారం ఇరిగేషన్ డీఈ రవికుమార్, ఏఈ గురుప్రసాద్‌తో పాటు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పీరా, కౌన్సిలర్లు పరిశీలించారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వైటీ చెరువు నుంచి వస్తున్న నీటితో చెరువుకు కొంత వరకు నీళ్లు వచ్చాయి. త్వరలో చెరువు నిండే అవకాశముందని ఇరిగేషన్ డీఈ తెలిపారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గార్లదిన్నె: కల్లూరులో శుక్రవారం ఉదయం 9గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ హాజరవుతారన్నారు. అధికారులు, ప్రజాప్రనిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం


సదస్సులో మాట్లాడుతున్న జడ్జి మంజుల

గుంతకల్లుటౌన్: పెండింగ్‌లో ఉన్న రాజీపడదగిన కేసులు లేదా న్యాయస్థానంలో ప్రీ లిటిగేషన్ దశలో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా సత్వరం పరిష్కరించుకోవచ్చని జేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ జి.మంజుల తెలిపారు. జాతీయ న్యాయ సేవాదినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం మోదినాబాద్‌లోని లాల్‌బహదూర్ శాస్త్రి మున్సిపల్ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. క్రిమినల్, సివిల్ కేసులు, పలు చట్టాలతో పాటు లోక్ అదాలత్ సేవలు, ఇతర ఉచిత న్యాయసేవలపై జడ్జి ప్రజలకు అవగాహన కల్పించారు. డిసెంబర్ 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీపడదగిన కేసులుంటే పరిష్కరించు కోవాలని తెలియజేశారు. వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య, లోక్ అదాలత్ సభ్యులు నాగేషు, గోపాలకృష్ణ, న్యాయవాది కృష్ణారెడ్డి, కోర్టు సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ఏకాదశి పూజలు

పామిడి: పట్టణంలోని చిన్న విఠోబ ఆలయంలో గురువారం రంగసుభే ఫిర్కా ఆధ్వర్యంలో ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భావసార క్షత్రియ భజన బృందం ప్రత్యేక కీర్తనాలాపనల నడుమ దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలకు ప్రాకారోత్సవం గావించారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం




యాడికిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, గుంతకల్లులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, నీలాంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, నాలుగున్నరేళ్లలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో సాగుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. గురువారం యాడికి 1 గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నం:1 గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు వివిధ పథకాల ద్వారా రూ26.41 కోట్ల నగదును ప్రత్యక్షంగా ప్రజలకు అందించిందన్నారు. పరోక్ష పథకాల ద్వారా మరో రూ.6.77 కోట్లు ప్రజలు లబ్ధి పొందారన్నారు. వెళ్లి జగనన్న ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకూ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ జగన్‌తోనే ఇవన్నీ సాధ్యమనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోవడంతోనే చంద్రబాబును ఛీకొట్టారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలు అన్నీ జగనన్న నెరవేర్చారన్నారు. జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అంతకు మునుపు ఎమ్మెల్యే వై ఏపీ నీడ్స్ జగన్ బుక్‌లెట్‌ను ప్రజలకు పంపిణీ చేశారు. సర్పంచు అనూరాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, వైస్ ఎంపీపీ చెన్నప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నేత భోగాతి, బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీలు వెంకట నాయుడు, ఎంపీడీఓ లక్ష్మినారాయణ, ఈఓఆర్‌డీ వెంకటేశ్వర్లు, ఈఓ ఎర్రిస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గుత్తి: చెట్నేపల్లిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ లబ్ధిదారుల వివరాలతో ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. సచివాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పీరా, పట్టణ సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు గద్దల రూతమ్మ, అరవింద్ బాబు, కేవీ రమణ, వరదరాజులు, నరేష్, వాల్మీకి శివ, జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, సీవీ రంగారెడ్డి, మండల సీనియర్ నాయకులు గద్దల నాగేంద్ర, జగదీష్, వీరాంజనేయులు, వెంకటేష్,అసేని, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: పెద్దపప్పూరు సచివాలయం–1లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం గ్రామస్తులకు అందించిన లబ్ధిని ఎంపీపీ వెంకటరామిరెడ్డి (రామయ్య) వివరించారు. ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముచ్చుకోట అమర్‌నాథరెడ్డి, ఎంపీటీసీ మేకల సరోజ, సర్పంచు ఓబులమ్మ, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సచివాలయ మండల కన్వీనర్ పెద్దిరెడ్డి, నేతలు జనార్దన్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రి అర్బన్: సీఎం వైఎస్.జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు యువ నేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాత మున్సిపల్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జి.రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించే జగనన్నను మరువద్దని కోరారు. కౌన్సిలర్ అతిఫా, మహబుబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జావిద్‌ఖాద్రీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న జనరంజకపాలన

యల్లనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య అన్నారు. గురువారం నిట్టూరు జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆయనతోపాటు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనరు ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. నిట్టూరు సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో పథకాల బోర్డును తిలకించారు. ఇంటింటికీ తిరిగి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని తెలియజేశారు. ఈ సందర్భంగా పైలా నర్సింహయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగాలంటే జగనన్న మరోసారి సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వేములపల్లి ఉప సర్పంచు ప్రతాప్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ పెద్దిరెడ్డి, నాయకులు వేములపల్లి యోగానందరెడ్డి, నిట్టూరు నాగేంద్రరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, డీలరు బాషా, మాజీ సర్పంచు మస్తాన్, సంగం బాషా, చిలమకూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పామిడి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత కోరారు. గురువారం ఖాదర్‌పేటలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆమెతో పాటు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జ్ జానకిరామిరెడ్డి, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ హాజరయ్యారు. ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ, వైస్ ఎంపీపీ కాయల మహేష్,రూరల్‌బూత్ కమిటీ కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీ మజ్జిగ రాజశేఖర్, సర్పంచ్‌లు సుశీలమ్మ, నారాయణస్వామి, మాజీ సర్పంచ్ బయపరెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: బాలాపురం గ్రామ సచివాలయం వద్ద గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. బాలాపురం గ్రామ సచివాలయ పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ కింద రూ.22.78 కోట్లు, పరోక్ష ప్రయోజనాల కింద రూ.3.24 కోట్లు ప్రభుత్వం అందజేసిందని ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. అనంతరం గ్రామ సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల బోర్డును సర్పంచ్‌లు రామకృష్ణారెడ్డి, రవిచంద్రారెడ్డి, మహేశ్వరరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. మండల కన్వీనర్ నాగేశ్వరావు, జేసీఎస్ కన్వీనర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: కల్లూరు–1 గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం నుంచి నాలుగున్నరేళ్లలో రూ.39.58 కోట్లు లబ్ధి చేకూరినట్లు ఎంపీడీఓ విజయ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం కల్లూరు–1 గ్రామ సచివాల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, నాయకులు చీమలు కేశవయ్య, చీమల రామకృష్ణ, బృందావన్ రామాంజనేయులు, మాబు, రవి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ బాబా యూనీస్, ఎంఈఓ చంద్రానాయక్, ఈఓఆర్డీ వెంకటలక్ష్మీ, సీహెచ్‌ఓ లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొప్పలకొండలో గురువారం రాత్రి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకట నారాయణ పార్టీ జెండా ఆవిష్కరించారు. జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ, నాయకులు పుల్లారెడ్డి, రామాంజనేయులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : క్రిష్టిపాడు సచివాలయం–1 వద్ద గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు రూ.25 కోట్లకు పైగా లబ్ధి చేకూరిందని తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీఓ కుళ్ళాయిస్వామి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ కొట్టాలపల్లి హరినాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి తెలిపారు. నాయకులు రామచంద్రారెడ్డి, మల్లేశ్వరరెడ్డి, సర్పంచ్ శివకృష్ణ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: అబ్బేదొడ్డి గ్రామంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్ మెట్టు లావణ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ జెండను ఆవిష్కరించారు. ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కరపత్రాలు, టోపీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఎంపీటీసీ లాలెప్ప, నాయకులు లక్ష్మికాంతరెడ్డి, మల్లయ్యయాదవ్, బేడల వెంకట్రాముడు, విశ్వనాథ్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ యాదవ్, గోపాల్‌రెడ్డి, రామరంగారెడ్డి పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: భోగసముద్రం గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే తనయుడు యువనేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.27 కోట్లు ప్రభుత్వం అందించిందని ఎంపీడీఓ రంగారావు తెలిపారు. అనంతరం గ్రామంలో కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈఓఆర్‌డీ జిలాన్‌బాషా, సెక్రటరీ సలీమ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, నాయకులు ఓబులరెడ్డి, గంగులకుంట కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరోసారి జగనన్న సీఎం కావాలి
–ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: రాష్ట్రంలో నిరుపేదల అభ్యున్నతి కోసం మరోసారి జగనన్న ముఖ్యమంత్రిగా కావాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. గురువారం నీలాంపల్లిలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని నాగలింగేశ్వర ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చాక పేదలకు పథకాలు ఇంటి వద్దకే అందించేందుకు సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గంలో 4 ఏళ్ల పాటు సాగునీరు అందించగలిగామన్నారు. నీలాంపల్లి సచివాలయంలో నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.22 కోట్లను పేదలకు అందించామన్నారు. ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ జగనన్న నవరత్నాల పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. ప్రజలు గత ప్రభుత్వంలో ఏ పథకాలు వచ్చాయి, జగనన్న ప్రభుత్వంలో ఏం మేలు జరిగిందో గమనించాలన్నారు. నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ సునీత, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, మండల కన్వీనర్ అంకే నరేష్, వైస్ ఎంపీపీ రామగోపాల్, సర్పంచులు శ్రీనివాసరెడ్డి, మాబున్నీ, ఎంపీటీసీలు అంజిన్‌రెడ్డి, కాలువ వెంకటలక్ష్మి, వైఎస్సార్ సీపీ సీనియర్ నేతలు గువ్వల రాజశేఖర్‌రెడ్డి, ఆలూరు రమణారెడ్డి, కొర్రపాడు భాస్కర్‌రెడ్డి, నాగలింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, బోనా నాగలింగారెడ్డి, ఎంపీడీఓ తేజోత్స్న, స్పెషలాఫీసర్ శ్రీదేవి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు పూల నారాయణస్వామి, ముత్యాలశీన, బుల్లే నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, అనంత, లక్ష్మిరెడ్డి, రసూల్, సాంబశివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరరెడి ఉన్నారు.

నార్పల: బండ్లపల్లి గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను ఆవిష్కరించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, సొసైటీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య, ఎంపీటీసీ శంకర్‌యాదవ్, ఎంపీడీఓ దివాకర్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, ఆది ఉన్నారు.


తాడిపత్రిలో మాట్లాడుతున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి


పామిడి మండలం ఖాదర్‌పేటలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత


నిట్టూరు సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న పైలా, ఈశ్వరరెడ్డి, భోగతి ప్రతాప్‌రెడ్డి

జగనన్నను మరోసారి ఆదరించండి

- 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: ఏపీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లల్లో సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన మేలును చూసి మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని 2వ వార్డు సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం బయట వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి మొత్తం వివరాలతో కూడిన బోర్డులను ప్రదర్శించారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే అనే బుక్‌లెట్ పంపిణీ చేశారు. అనంతరం వార్డు కౌన్సిలర్ మెహరున్నీసా అధ్యక్షతన జరిగిన సభనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను (99.5 శాతం) అమలు చేసిన ఘనత జగనన్నదేనన్నారు. సంక్షేమ రథసారధి, అహర్నిశలూ ప్రజాశ్రేయస్సుకు పరితపిస్తున్న జగనన్న ఈ రాష్ట్రానికి ఎందుకు అవసరమో ఆయన వివరించారు. కౌన్సిలర్లు మెహరున్నీసా, మాచర్ల సుజాత, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు నైరుతి రెడ్డి, మైమూన్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఆయా వార్డుల ఇన్‌ఛార్జ్‌లు పీఎస్.మస్తాన్, మాచర్ల శివ, జేసీఎస్ కన్వీనర్లు జింకల రామాంజినేయులు, ఎండీ.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏపీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కసాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సచివాలయంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 3400 మంది ఓటర్లు ఉన్న కసాపురం గ్రామంలో సగానికి పైగా సంక్షేమ పథకాలను పొందిన లబ్ధిదారులు ఉన్నారంటే జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎంతలా అమలు అయ్యాయో తెలుస్తుందన్నారు. అనంతరం బస్టాండ్ వద్ద నున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ బీవీ మాధవి, వైస్ ఎంపీపీ ప్రభావతి, జెడ్పీటీసీ కదిరప్ప, గ్రామ సర్పంచ్ రాయల్ అనిత, ఎంపీటీసీ జ్యోతి, ఎంపీడీవో వెంకటరమణప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి


ఎల్లుట్లలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు: పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. గురువారం ఎల్లుట్ల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే స్థానిక నాయకుల సిఫార్సులు తప్పనిసరిగా ఉండేవన్నారు. జగనన్న ప్రభుత్వంలో సిఫార్సులకు తావులేకుండా అర్హతే ప్రమాణికంగా అందరికీ సంక్షేమ పథకాలు అందుతునాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రంలో నవశకానికి నాంది పలికారన్నారు. ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా గ్రామాల్లోనే అన్ని ప్రభుత్వ సేవలను అందించే విధంగా వ్యవస్థను పటిష్టపరిచారన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే జగనన్న ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు ప్రజలకు ఎంతో చేరువ అయ్యాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలు ధైర్యంగా తమ పనులను చేసుకోవడంతో పాటు, గ్రామంలోని అన్ని రకాల ప్రభుత్వ సేవలను పొందుతున్నారని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్‌ను అందజేశారు. ప్రతి గడపకూ వెళ్లి ఆప్యాయంగా పలకరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంపీటీసీ చిల్లా లక్ష్మిదేవి, మండల కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు మిద్దె కుళ్లాయప్ప, నాగేశ్వరరెడ్డి, లగినేని శేఖర్, రాజు రాయల్, దినేష్‌రెడ్డి, బాలరాజు, లక్ష్మినారాయణ, బాలయ్య, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమై సేవలు అందించండి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


సజ్జలదిన్నె సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రజలతో మమేకమై సేవలు అందించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. వెంకటరెడ్డిపల్లి, కావేటి సముద్రం, సజ్జలదిన్నె గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రశ్నించారు. గ్రామస్తుల సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. సంక్షేమ పథకాలను ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందించాలన్నారు. పింఛన్ల పంపిణీ, వైద్య సేవలపై అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ రమణమ్మ, మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, ఎంపీటీసీ పవన్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఆలూరు రామేశ్వరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, నాగేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, శంకర్‌రెడ్డి, రమణారెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి: గన్నెవారిపల్లి కాలనీకి చెందిన 15 టీడీపీకి చెందిన కుటుంబాల పద్మశాలీయులు వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం జీవీపీ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో యువనేత కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ యూత్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, నాయకులు గడ్డం పరమేష్ ఆధ్వర్యంలో శీపాల గణేష్, చంద్ర, శీను, వెంకటనారాయణ, గోపాల్, రంగనాయకులు, రాజుతో పాటు పలు కుటుంబాలకు చెందిన వారికి సాయి ప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పాలన, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. స్థానిక నాయకులు సింగం సాగర్‌రెడ్డి, ప్రభాకర్, ప్రణయ్‌కుమార్‌రెడ్డి, కుళ్లాయప్ప, సతీష్‌కుమార్, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

క్లెయిమ్‌లు, ఫిర్యాదులను నిశితంగా పరిశీలించండి

గుంతకల్లుటౌన్: పోలింగ్ కేంద్రాల వారీగా ఫారమ్–7 కింద అందిన క్లెయిమ్‌లతో పాటు ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించాలని ఆర్‌డీఓ శ్రీనివాసులు రెడ్డి ఆదేశించారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 2,3 తేదీల్లో జరిగే ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు ఉన్నట్లయితే ఫారమ్–6,7,8లు తీసుకోవాలని సూచించారు. ఓటరు మరణించినా, శాశ్వతంగా గ్రామం వదిలి వెళ్లినా లేక ఒకే వ్యక్తికి రెండు పోలింగ్ కేంద్రాల్లో ఓటు ఉన్నా వాటిని గుర్తించి తొలగించాలని తెలియజేశారు. తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లావణ్య, ఈడీటీ సువర్ణ పాల్గొన్నారు.

ప్రజా రక్షణభేరి పోస్టర్ల విడుదల

తాడిపత్రి అర్బన్: స్థానిక ఎన్‌జీఓ కార్యాయంలో గురువారం ఈనెల 15న విజయవాడలో తలపెట్టిన ప్రజా రక్షణభేరి పోస్టర్లను గురువారం సీపీఎం నాయకులు విడుదల చేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు నాగరాజు, శ్రీరాములు, రామ్మోహన్, రామకృష్ణ, రవి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సు రద్దు

యాడికి: టపాసుల విక్రయాల్లో నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సు రద్దు చేస్తామని తహసీల్దార్ బాలమ్మ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో లైసెన్సుదారులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ దుకాణాల మధ్య కనీసం 10 అడుగుల దూరం ఉండాలన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వండి

తాడిపత్రి అర్బన్: గన్నెవారిపల్లి కాలనీ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ కార్యదర్శి హనుమంతరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి కార్మికులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

పెద్దపప్పూరు: బొందలదిన్నెలో బుధవారం అర్ధరాత్రి సెబ్ పోలీసులు చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో కోమలి నారాయణరెడ్డి ఇంట్లో దాదాపు రూ.లక్ష విలువ చేసే 809 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యం పట్టుబడింది. కర్ణాటక నుంచి మద్యం తెప్పించి, అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లుగా గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు సెబ్ సీఐ విజయ్ కుమార్ తెలిపారు.

టేకుచెట్ల నరికివేత

పెద్దపప్పూరు: దేవుని ఉప్పలపాడులో 17 టేకు చెట్లను నరికివేసిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కుళ్లాయిరెడ్డి, సాంబశివారెడ్డి బంధువులు. వారు పక్కపక్కనే పండ్లతోటలు సాగు చేశారు. సాంబశివారెడ్డి తన పొలం గట్టుకు 8 ఏళ్ల క్రితం టేకుచెట్లను నాటాడు. గురువారం పండ్లతోట వద్దకు వెళ్లి చూడగా 17 టేకుచెట్లు నరికేసినట్లు గుర్తించాడు. టేకు చెట్ల కారణంగా తమ మామిడి చెట్ల ఎదుగుదల తగ్గిపోతోందని భావించి కుళ్లాయి రెడ్డి, సంజీవ రెడ్డి వాటిని నరికేసినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ శరత్‌చంద్ర ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

మహిళ ఆచూకీ లభ్యం

యాడికి: ఇంటి నుంచి చిన్నారితో వెళ్లిపోయిన మహిళ ఆచూకీ లభ్యమైంది. వివరాలు.. మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన ధనలక్ష్మీ ఈ నెల 5న తన మూడేళ్ల కూతురు లాస్యతో కలిసి వెళ్లిపోయింది. ధనలక్ష్మి భర్త కృష్ణమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె కోసం గాలింపు చేపట్టారు. ఫోన్ లొకేషన్ ఆధారంగా ఆమె మంత్రాలయం రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఉన్నట్లు గుర్తించారు. గురువారం ఆమెను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పిలుచుకొచ్చి కృష్ణమూర్తికి అప్పగించినట్లు ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.